# అప్పల నరసింహం సాహసం

"సంఘ సంస్కారి"

ఆంధ్రదేశమునకు ఉత్తరంగా రాళ్లపల్లి అనే కుగ్రామం ఒకటి కలదు. పూర్వం ప్రఖ్యాతిచెందిన పట్టణాలలో ఒకటైనట్లు చారిత్రాత్మకాధారము లున్నవని ఆవూరిప్రజ లంటారు. నిజమేమైనా నేడు మాత్రం పల్లెటూరనియే చెప్పవలెను. అయితే ఒకవిశేషం. ఈప్రపంచకంలో మానవుని జీవితయాత్ర సుఖంగా జరగటానికి ఎన్ని సౌకర్యములు కావలెనో అన్నీ ఆవూరిలో ఉన్నవి. పైన వర్ణాశ్రమధర్మం చక్కగా పాటిస్తారు. పరస్పరహక్కు స్వాతంత్ర్యములకు నిరోధము కలుగకుండా స్వోదరపోషణ జరుగునట్లును, ప్రజాసౌఖ్యం పెంపొందేటట్లును ఎవరినిర్ణీతవిధులను వారు చేస్తూఉంటారు. ఇట్లావ్యక్తిసంతుష్టి చేకూరేటట్లు ఎవరిమట్టుకు వారు ప్రవర్తిస్తూఉన్నా, బహిఃప్రపంచానికి వారికి ఏవిధమైన సంబంధము లేదు.

రాళ్లపల్లిలో బ్రహ్మయ్యగారని ఒక నియోగిగృహస్థు కలడు. ఆవూరిలో లౌకిక వ్యాపారాలేవివచ్చినా బ్రహ్మయ్యగారి సలహా లేనిదే ఎవ్వరు ఏపనియు చేసేవాడుక లేదు. ఆవూరికి ఆయన కరణం కాదు. గాని కరణంకంటెకూడా బ్రహ్మయ్యగారికే ప్రతిపత్తి యెక్కువ. చాలారోజులవరకు, పాపం, ఆయనకు సంతానం లేదు. ఆకారణంచేత పుణ్యక్షేత్రదర్శనార్థం ఆంధ్రదేశంలోయాత్ర చేసారు. ఏకారణంచేతనైతేనేమి యాత్ర చేసిన ఏణ్ణర్థం దాటకుండానే బ్రహ్మయ్యగారికి పుత్రసంతానం కలిగింది. కుర్రవాడికి అప్పలనరసింహం అని నామకరణం చేసారు. లేకలేకపుట్టినవాడు గనుక కొడుకుని బహుగారాబంగాను ఏయేయేట శాస్త్రసమ్మతమైన యేయేకార్యములు చేయవలెనో అవన్నియు జరుపుచు పెంచుచున్నారు. అప్పలనరసింహామునకు శైశవం దాటింది. ఐదవయేట ఖరాగా ఐదవనెల ఐదవరోజున అక్షరాభ్యాసం చేసారు. దైవకటాక్షంవల్ల ప్రసాదింపబడిన వానికి విద్య కేమిలోటుగనకను? సహపాఠులందరికంటె వేయిరెట్లు ఎక్కువ తెలివిగా ఉండి శ్రద్ధాభక్తులతో విద్యనభ్యసిస్తున్నాడు. పండ్రెండేళ్లు వచ్చేసరికే ఆవూరిలో ఉన్న చదువు పూర్తిఅయిపోవటంచేత ఇంటిదగ్గర కూర్చొనవలసిన అవస్థ వచ్చింది. అటువంటి కుశాగ్రబుద్ధిని సోమరిగా ఉంచటం బ్రహ్మయ్యగారికి ఇష్టం లేదు. ఏదైనా ఉన్నతవిద్య ఉన్నపట్నానికి పంపుదామంటే కొడుకునివిడిచి

ఉండటం కష్టం. తుదకు విజయనగరం పంపించటానికి నిశ్చయించారు. ఎందుకంటే అక్కడ దూరబంధువులైనా ప్రాణమిత్రులైన సోమశేఖరంగారున్నారు. ఆయన ఇదివరలో రాళ్లపల్లి వచ్చినప్పుడు అప్పల నరసింహం తెలివితేటలు కనిపెట్టి విద్యకోసం విజయనగరం పంపమని రెండుమూడుసారులు బ్రహ్మయ్యగారితో అన్నారు. అందుచేత విజయనగరం పంపితే పిల్లవాడు సోమశేఖరంగారి అదుపాజ్ఞలలో ఉండటానికి వీలుండటంచే ఒంటరిగా ఉంటాడన్నా దిగులుండదని బ్రహ్మయ్యగారనుకున్నారు.

ఆనాటిరాత్రి భోజనానంతరం బ్రహ్మయ్యగారు ఈసంగతిని భార్య రంగమ్మగారితో చెప్పారు. అసలే ఆడది; పైగా కొడుకును విడిచి ఉండటం ఏమిటో ఇదివరకు ఎరుగదు. అందుచేత బ్రహ్మయ్యగారిమాట వినగానే తెల్లపోయింది. లోలోపల పుట్టుచున్న భావాల్ని పైకిచెప్పటకు నోరు రాలేదు కాని బాష్పరూపమున అవి పైకి చొచ్చుకొని వచ్చినవి. దగ్గరనున్న అప్పలనరసింహమును ఒడిలోకి ఈడ్చుకొని అతనితలను దువ్వుచు జాలిగొలుపుచూపులతో బ్రహ్మయ్యగారి వైపు చూచింది. ఆయనకును గుండె నీరైంది. కాని బ్రహ్మయ్యగారు ధైర్యం తెచ్చుకొని విద్యలేని పురుషుడు వ్యర్థమని విజయనగరంలో సోమశేఖరంగారు పిల్లవాణ్ణి తమకంటెకూడా ఎక్కువగా చూస్తారని, విద్యానంతరం అప్పలనరసింహమునకు ఏ లాకుసూపరెంటో లేకపోతే జడ్జియో అవునని చెప్పి భార్యను ఒప్పించారు.




"దగ్గరనున్న అప్పలనరసింహమును ఒడిలోకి ఈడ్చుకొని అతని తలను దువ్వుచు జాలిగొలుపు చూపులతో బ్రహ్మయ్యగారివైపు చూచింది."

జ్యేష్ఠశుద్ధ త్రయోదశినాడు అప్పల నరసింహం ప్రయాణం. ఆనాటికి రంగమ్మగారు కొడుకుకు ఇష్టమైన పిండివంటలు చేసి అతను పట్టుకొనివెళ్లుటకు ఒక తాటాకుబుట్టలో వేసి కట్టింది. శుభ్రంగా తలంటి స్నానం చేయించి ఇష్టాన్నతృప్తునిచేసి వెయ్యేళ్లు ఆయుస్సు ఉండునట్లు యం. ఏ., బి.ఎల్., పాసు అవునట్లు దీవించింది. బ్రహ్మయ్యగారు కొడుకు ఒంటరిగా ఉండబోతున్నాడు కనక గురువులయెడల, పెద్దలయెడల అందులో ముఖ్యంగా సోమశేఖరంగారియెడల మర్యాదతో మెలగవలయుననని, శ్రద్ధాభక్తులతో పాఠములను చదువుకొనుచు

డబ్బును అనవసరంగా వెచ్చింపక, అవసరమైనవానికి లోటులేకుండా వాడుకొనవలెనని యు మొదలైన హితవాక్కులను బోధించి, ఆనాడే విజయనగరం పోవుచున్న సుబ్బావధాన్లుగారితో అప్పలనరసింహమును పంపేశారు.

మర్నాడు ఉదయం 8 గంటలకు అప్పలనరసింహం సోమశేఖరంగారియింటికి వెళ్లాడు. అతన్ని చూడటంతోనే సంతోషంతో సోమశేఖరంగారు ఎదురుగావచ్చి ఇంటిలోకి తీసుకువెళ్లారు. సోమశేఖరంగారిభార్యకూడా అప్పలనరసింహమును ఆదరభావంతో ఆహ్వానించింది. వారిద్దరికంటె వారికూతురు సుశీలకు అప్పలనరసింహమును చూడటంతోనే అమితానందం కలిగింది. అన్నదమ్ములుగాని అక్కచెల్లెళ్లుగాని లేకపోవటంచేత ఒంటరిగా ఉంటున్న సుశీలకు అప్పలనరసింహం యెడల స్నేహభావం కలిగింది. అప్పటికి సుశీలకు సుమారు పదేళ్లుండును. 5-వ తరగతి చదువుచున్నది. తనకంటె వయసులోను, విద్యలోను పెద్దవాడైన అప్పలనరసింహము తనకు ఆటపాటలలో తోడుగాను, చదువులో గురువుగాను ఉంటాడని ఉత్సాహంతో ఉప్పొంగిపోయింది. సోమశేఖరంగారు అప్పలనరసింహమును 7-వ తరగతిలో చేర్పించారు. చేరిన కొద్దిరోజులకే ఉపాధ్యాయులకు ఇతనంటే తెలివిగలవా డన్న అభిప్రాయం పడింది. అతన్ని క్లాసుకు మానిటరుగా వేసారు. పరీక్షలలో ఎప్పుడు మొదటిమార్కు అతనికే వస్తూయుండేది. ఉపాధ్యాయులు అప్పలనరసింహం తెలివినిగూర్చి సోమశేఖరంగారితో ప్రసంగిస్తూయుండేవారు. సుశీల అదివిని చక్కటి స్నేహితుడు దొరికినందుకు మరీ సంతోషించేది. చదువులో తనకు తెలియని ప్రతివిషయమును అప్పలనరసింహమును అడిగి గ్రహిస్తూ అతని తెలివితేటలకు అబ్బురపడుతూ ఉండేది.



"చదువులో తనకు తెలియని.........అబ్బురపడుతూ ఉండేది"

పాఠశాలనువిడిచి ఇంటనున్నపుడు సుశీలా అప్పలనరసింహములిద్దరు ఎప్పుడు ఒకచోటనే ఉండేవారు. సోమశేఖరంగారు, భార్య వీరి పొత్తును చూచి సంతోషించుచు ఉండేవారు.

రోజులు జరిగిన కొలది వీరి స్నేహము వృద్ధిచెందుచున్నది. సుశీల అప్పలనరసింహమును విడిచిపెట్టుట లేదు. వా రిద్దరు మాట్లాడుకొనుచుండగా ఎవరైనాపిలిస్తేవారిమీద

సుశీల కోపంచేసేది. అప్పలనరసింహాము సెలవులకు యింటికి వెళ్లేటప్పుడు ఒక్కొక్క మారు అతనితో రాళ్లపల్లి వెడుతూఉండేది. వీలులేనప్పుడు ఏమియు తోచక పిచ్చెత్తిన దానివలె ఆరోజు ఎలాగో గడిపేది. అప్పల నరసింహామునకుకూడా ఆలాగుననే ఉండేది.

అప్పలనరసింహాము సోమశేఖరం గారి యింటికి వచ్చి మూడుసంవత్సరములు దాటింది. ఆకాలంలో సుశీలకు అప్పలనరసింహాముపైన మొదట అంకురించిన అవ్యాజస్నేహభావం క్రొత్తరూపం దాల్చింది. సుశీలకిప్పుడు 13 సంవత్సరములు. అప్పలనరసింహామునకు 15 ఏళ్లు దాటినవి. వయసుతోపాటు సంబంధవైఖరికూడ మార్పు చెందినది. అనగా ఇద్దరికిని విరుద్ధభావము పుట్టినదని కాదు. మొదట నిరాకారమై ప్రథమసందర్శనముననే ఐంద్రజాలికుని చెట్టువలె తలఎత్తినమైత్రి ఇప్పుడు ప్రేమక్రింద మారినది. ఈమార్పుతో పూర్వపు పరిచితి కొంత తగ్గినది. అవయవసౌభాగ్యం గలపిల్ల పెండ్లియీడు వచ్చినతరువాత, బాలుడైనను సుందరాకారుడైన పెరవానిదగ్గర చనువుగా మసలుటకు జంకుట సహజమే. వెనుకటివలె చదువునేర్చుకోటానికి అప్పలనరసింహాందగ్గరకు రావటం మానేసింది. కారణం అతనుకూడా గ్రహించి సుశీలతో తరుచుగా మాట్లాడటం లేక. అతనికిమాత్రం మాట్లాడటం తప్పుకాదని గట్టినమ్మకం వుంది. కాని లోకానికి వెరిచి ఏమినిందవస్తుందో అని భయపడుచున్న సుశీలకు నొప్పి కలగచేసినవాడవుతాడేమో అన్నసందేహంచేత తాను కూడా ముక్తసరుగా ఉంటున్నాడు.

ఇలా కొన్నాళ్లు గడిచినవి. మూడేళ్లు ఎప్పుడు విడవకుండా వుండని కారణంచేత అప్పలనరసింహామునకు సుశీలకు దూరంగా వుండటం కష్టంగా వుంది. ఎప్పుడో ఒకసారి ఆమెను కలుసుకొని తనమనసులో ఏర్పడి ఏర్పడకుండా ఉన్నభావాల్ని ఆమెతో చెప్పవలెనని అతనికి ఆశ మెండుగా వుంది. ఒకనాడు సోమశేఖరంగారు భార్య ఆప్తాల్లో వారిచుట్టాలెవరో పోయినారంటె పరామర్శ చేయటానికి వెళ్లారు. సుశీల ఇంట్లోనే ఉన్నది. ఆరోజున అప్పలనరసింహం కాలేజీనుంచి ఒకగంట ముందు వచ్చాడు. దొడ్లో జామచెట్టుక్రింద కాయలుకోస్తూ సుశీల నిలుచున్నది. ఇంట్లో ఆమెతల్లిదండ్రులు లేనట్లు కనిపెట్టి అప్పలనరసింహం దొడ్లోకి వెళ్లాడు. ఆస్థితిలో అతన్ని చూడగానే ఆమె కేమితోచక అటునిటు బెదిరిబెదిరి చూచింది. ఆమెఖంగారు కనిపెట్టి "నేను పూర్వపు అప్పలనరసింహామునే" అన్నాడు. ఆమాట విని సుశీల తలవంచుకొని లోపల నవ్వుకుంది. అప్పలనరసింహాము కడుపులోఉన్నది చెప్పేద్దామన్న ఊహతోనే వచ్చాడు; గాని, ఆమెను సమీపించేటప్పటికి నోట మాట రాలేదు. ఇద్దరు ముగ్ధులై 3 నిమిషాలున్నారు. ఎలాగైనా మగవాడుగనక అప్పలనరసింహం ధైర్యంచేసి—"సుశీలా! నీలో మార్పుకు కారణం నాకు బోధపడలేదుసుమా" అన్నాడు.


ఆమె కొంచమూరుకొని "బోధపడక పోవటానికి ఇదేవన్నా లెఖలప్రాబ్లెమా ఏమిటి?" అన్నది.

వెనుకటిధోరణిలో మాట్లాడుతోన్నందుకు సంతోషించి "ఈమధ్య నాకు మాథమాటిక్సు బాగా వస్తోంది. మొన్న పరీక్షలో 50 మార్కులుకూడా వచ్చాయి. ఇంతకు నే చెప్పబోయే దేమిటంటే నాకు బోధపడని విషయం లెఖలప్రాబ్లెము కా"దని అసలు విషయమును వ్యంగ్యముగా సూచించాడు.

తను వేళాకోళమునకు అన్నదానిని అప్పలనరసింహం తప్పుగా అర్థముచేసుకొన్నానని కారణం శీఘ్రంగాచెప్పకపోతే కోపం వస్తుందేమో అని భయపడి నమ్రతతో "వెనకొకసారి మాతలిదండ్రులు నన్ను మీ కివ్వవలెనని అనుకుంటోంటే విన్నాను. అప్ప..."

"ఓహో! అయితే ఇదంతా సిగ్గాఏమిటి" అని వెనుకకు చూడగా సోమశేఖరం గారు వంట యింటి తలుపు తెరుస్తున్నారు. ఇంక అక్కడ ఉండటం భావ్యంకాదని అప్పల నరసింహం దక్షిణపువైపుసందుగుండా వాకిటిలోకి పరుగెత్తాడు.

సోమశేఖరంగారు తన కూతురికి అప్పల నరసింహం తగినవాడవుటయేకాకుండా వారి




"ఓహో! అయితే ఇదంతా సిగ్గా ఏమిటి?"

ద్దరికి అన్యోన్యము ప్రేమ కుదిరినట్లు కూడా గ్రహించారు. మరునాడు సుశీలను అప్పలనరసింహమునకీయవలెనని తన యుద్దేశమును తెలుపుచు బ్రహ్మయ్యగారికి జాబువ్రాసారు. సోమశేఖరంగారు సంఘసంస్కారి యని ఆ వైపులను ప్రతీతి. అంచేత బ్రహ్మయ్యగారు వారి అసమ్మతిని తెలుపును జవాబును పంపారు. వేరువిధముగా ఎట్లు జరుగును? బ్రహ్మయ్యగారు పూర్వాచారపరాయణులు. సంస్కర్తలతో వియ్యమొందుట వారికి సహజముగ రుచింపదు. ఊరివారెవరైనను వారిని ఒప్పింతురనుకొందమా బ్రహ్మయ్యగారున్నది వర్తమాన పరిస్థితులతో సంబంధములేనిపూర్వపుపక్క అగ్రహారం. అప్పలనరసింహమును సోమశేఖరంగారి యింట్లో ఉంచటం ముప్పని భావించారు. వెంటనే విజయనగరం వెళ్లి అప్పల నరశింహం ఉపాధ్యాయులతో సంప్రతించి కుర్రవాడిని కాలేజీహాస్టలులో చేర్పించి భయము చెప్పి బ్రహ్మయ్యగారు వెళ్లిపోయినారు.

అప్పల నరసింహమునకు తండ్రి చేసిన ఏర్పాటు లేమి రుచించలేదు. కాని ఎదురు చెప్పటానికి ధైర్యం చాలిందికాదు. హాస్టలులోనే కాలం వెళ్లబోస్తున్నాడు. సోమశేఖరంగారియిల్లు వదలినాడన్నమాటేకాని సుశీలను మరువలేదు.

అప్పలనరసింహము సరిగా 20 సంవత్సరాలు వచ్చేసరికి బి. యే. పరీక్షకు వెళ్లాడు. వేసంగిసెలవులు యిచ్చారు. హాస్టలునుంచి పిల్లలందరు ఎవరియిళ్లకు వారు పోవటానికి ప్రయత్నాలు చేసుకుంటున్నారు. కాని అప్పలనరసింహమునకు యింటికి వెడదామన్న కుతూహలం ఉన్నట్లు కనుపించదు. ఒకటిరెండురోజు లాగి తీవ్రంగా ఆలోచించాడు. ఇంటికి వెడితే వాళ్లతండ్రి తాలూకాలో గుమాస్తాగా ప్రవేశించమని చంపుతా... అంతచిన్నతనంలోనే ఉద్యోగంలో ప్రవేశించి ఆశయాల్ని చంపుకొని దాస్యవృత్తి నవలంబించటానికి అతనికి ఇష్టంలేదు. ఇంతకంటె గొప్పచిక్కొకటి ఉంది; సుశీలను విడిచి ఆజన్మాంతం ఏకాకిగా ఉండవలసి వుంటుంది.

మరునాడు ఉదయం సోమశేఖరంగారిని కలిసి ఆలోచించాడు. కాని ఆయన రెండు మూడేళ్లలో కొంతమార్పు చెందాడు. సుశీలను అప్పలనరసింహమునకు ఇవ్వనట్లును వేరేసంబంధము కుదిరినట్లును నిర్మొహమాటముగా చెప్పాడు. అక్కడ అతను ఒక్క నిముసమైనను ఆగక దారిలో సింహద్వారము దగ్గరనున్న సుశీలతో రహస్యముగ ఏమో మాట్లాడి తనవసతికి చేరుకున్నాడు. ఆరోజుననే బ్రహ్మయ్యగారికి తనయభిప్రాయములను వెలిపుచ్చుచు ఉత్తరమును వ్రాసాడు.

బ్రహ్మయ్యగారు రంగమ్మగారు సెలవులకు కొడుకు యింటికి వస్తాడని ఉవ్విళ్లూరుచున్నారు. బి. యే., చదువుకున్న కొడుకు కుడిభుజంలాగున ఉంటాడని బ్రహ్మయ్యగారు అమితానందం పడుతున్నాడు. ఊళ్లోవాళ్లు కూడా రంగమ్మగారి అబ్బాయి అప్పలనరసింహం బి. యే., పరీక్షకు వెళ్లాడని విని వారి వూళ్లో ఒకడైనా ఇంగ్లీషుచదువులో పెద్దవా

పైనాడని సంతోషించారు. ఇంతలో బ్రహ్మ పెట్టినను ఆప్రేమ రూపుమాయలేదు. తుద య్యగా రొకనాడు అరుగుమీద కూర్చుని కామెను వివాహమాక నిశ్చయించినాను.



అది మీకు సమ్మతము కాదని నాకు పూర్తిగ తెలియును. సుతునకు పితృ వాక్య పరిపాలన ప్రథమకర్తవ్యమైనను, స్వీయాభిప్రాయముపితృ వాక్యనకువిరుద్ధముగా నున్నపుడు మొదటిదా నినేయనుసరించవలయు నని లోకమున మహా త్ములు చెప్పుచున్నారు. ఆకారణముచే మీమా ట త్రోసిపుచ్చవలసి వ చ్చినందులకు మిగుల వి చారముగనున్నది. మా నవుని జీవితమును తన యరచేతిలో నిడుకొని ప్రపంచచక్రమును ద్రి ప్పుచున్న అదృష్టదేవత

"బ్రహ్మయ్యగారు ...ఖంగారుపడుతూ ఇంటిలోకివెళ్లి ఉత్తరంవిప్పిచూచేసరికి..."

ఉండగా పోస్టుజవాను ఉత్తరం చేతికందిచ్చాడు. కొడుకు దస్తూరిచూచి మనిషికి మారుగా ఉత్తరం వచ్చినందుకు ఖంగారుపడుతూ ఇంటిలోకివెళ్లి ఉత్తరం విప్పి చూచేసరికి యీ విధంగా ఉంది : విజయనగరం.

ప్రియమగు తండ్రీ!

ఈ జాబులోని విషయములు మీకు ఆశ్చర్యమును విచారమును గొలుపవచ్చును. కాని తుదివరకు ఓపికతో చదువ ప్రార్థితులు. నేను సోమశేఖరంగారి కుమార్తెను ప్రేమించి నట్లు వారు మీ కిదివరకు వ్రాసిన ఉత్తరము వలన గ్రహించియేయుందురు. మీరు నన్ను వారి యింటనుండి లేవనెత్తి హాస్టలులో ప్రవేశ

మిగులచపలచిత్తురాలు. మొదటినుండియు సుశీలనునాకిచ్చుటకుసమకట్టిన సోమశేఖరంప్రముఖుడు ఏకారణముచేతనో ఆమెను వేరొకనికికట్టుటకు తలంచెనట. కాని సుశీలకమాత్రము నాయందలిప్రేమ చలించలేదు. అందుచే అనుకూలింపనిపరిస్థితులలోనుండి కృశించుటకంటె ఒరుల ప్రేక్ష మక్కరలేక మతాంతరులమై మాయాభీష్టమును నెరవేర్చుకొనుటకు నేనును సుశీలయు నిశ్చయించినారము. జనకులగు మీకు సంగతి విశదీకరించియుంటిని. మీకును అమ్మకును వందనములు. క్షమింప వేడుక.

చిత్తగించవలెను,
అప్పల నరసింహం.